# ఆలోచించి ఓటు వేయండి

## ఇంటింటి ప్రచారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్/బంజారాహిల్స్/హిమాయత్‌నగర్, నవంబర్ 14 : రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పట్టాలని కోరుతూ ఎమ్మెల్యే దానం నాగేందర్ మంగళవారం ఖైరతాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందిరా నగర్‌కాలనీ, డబుల్ బెడ్రూం, మహాభారత్‌నగర్, గాంధీ నగర్, న్యూసీఐబీ క్వార్టర్స్, శ్రీనివాస్, నెహ్రూ నగర్, జాగిర్‌దార్‌బాడా, లక్ష్మీనగర్, పార్థివాడ తదితర బస్తీల్లో ఇంటింటికెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానంకు మహిళలు నిరాజనాలు పలికారు. పలువురు ఆడపడుచులు బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్లే ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని, కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టాలని, రాష్ట్రమంతా కేసీఆర్ వెన్నంటి ఉన్నారని, అభివృద్ధి నినాదంతోనే ఓట్లు అడుగుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ తాజాగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమానికి అనేక కార్యక్రమాలు పొందుపర్చారని, రూ.15లక్షల హెల్త్‌కార్డు, ఆరోగ్య బీమా పథకం, సమాఖ్య సంఘాలకు గృహాలు, సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు లాంటి అనేక బృహత్తరమైన పథకాలు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న, మాజీ కార్పొరేటర్ జి. కృష్ణా యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు మహేందర్ బాబు, మహేశ్ యాదవ్, ప్రవీణ్, రాజు, రాంరెడ్డి, బాక్సర్ అశోక్, తాండ్ర మేఘన, ఫకీరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ సమర్థపాలనతోనే హైదరాబాద్‌లో ప్రశాంతత

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని లెజెండ్ సూరజ్ అపార్ట్‌మెంట్ వాసులతో పాటు అగర్వాల్ సమాజ్ సభ్యులతో ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు పలకాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వ సమర్థ పాలనే కారణమని దానం నాగేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అగర్వాల్ సమాజ్ నాయకులు సురేందర్ అగర్వాల్, ముకుంద్ లాల్ అగర్వాల్, డా. అజయ్ అగర్వాల్, నావల్ బన్సల్, కైలాష్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే దానంకు మంగళహారతులు పడుతున్న స్థానిక మహిళలు



ఖైరతాబాద్‌లో దానంకు బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ



వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని స్టడీ సర్కిల్, వెంకటేశ్వరనగర్ బస్తీల్లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి





ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను సత్కరిస్తున్న లెజెండ్ సూరజ్ అపార్ట్‌మెంట్ వాసులు

దానం ప్రచారానికి భారీగా హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు





బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లో ఇంటింటా ప్రచారం చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్ తదితరులు

నందినగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ భారతీనాయక్



**చేరికలు:** బీజేపీ మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి అఖిల్ అహ్మద్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి గౌడ్ సమక్షంలో మంగళవారం నారాయణగూడలోని క్యాంప్ కార్యాలయంలో అఖిల్ అహ్మద్‌తో పాటు మరికొంత మంది యువకులకు మహాలక్ష్మిగౌడ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. – హిమాయత్‌నగర్,నవంబర్14

## ఇంటింటికీ మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలి



ఖైరతాబాద్ డివిజన్ బూత్ ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు అరుణ్‌కుమార్

బంజారాహిల్స్,నవంబర్ 14: ఖైరతాబాద్ డివిజన్‌లోని బూత్ ఇన్‌చార్జీలతో పాటు ముఖ్యనాయకుల సమావేశం మంగళవారం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కే.అరుణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. డివిజన్‌లో ఇంటింటా ప్రచారం కొనసాగుతున్న తీరును సమీక్షించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అధ్యక్షుడు అరుణ్‌కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్,కల్యాణ్, గోగికార్ రాజేశ్వర్, ఎంఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**బీఆర్‌ఎస్‌లోకి వలసలు:** బంజారాహిల్స్ డివిజన్ సింగాడకుంటకు చెందిన పలువురు మహిళలు ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో మూరకొండ అనసూయ, విజయ, వెంకటమ్మ, మహాదేవమ్మ తదితరులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుసుకున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి వారిని కలిసి బీఆర్‌ఎస్ గూటికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జలాలుద్దీన్, కతాల్ హుస్సేన్,ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. – బంజారాహిల్స్,నవంబర్ 14

## వేరే పార్టీలకు ఓటేస్తే ముప్పు




బంజారాహిల్స్ డివిజన్ బోళానగర్‌లో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్,నవంబర్ 14: మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన బీఆర్‌ఎస్ పార్టీకి తప్ప వేరేపార్టీలకు ఓటేస్తే మతతత్వ శక్తులకు ఊతం ఇచ్చినట్లే అని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని బోళానగర్ బస్తీలో మంగళవారం సాయంత్రం ప్రజా ఆశీర్వాదసభలో దానం నాగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తరువాత పేదల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పేదరికం కారణంగా నాణ్యమైన విద్యను అందుకోలేని మైనార్టీల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలవద్దకు వచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు ఫైజల్ జాబ్రి, నాసిర్, షేక్ ఇమ్రాన్. రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్థానిక మహిళలు, ముస్లింలు